తొందరపడి ఓ కోయిల ముందే కూసింది...

ప్రజాశక్తి- పూతలపట్టు: సాధారణంగా జనవరి మాసంలో మామిడి పూత వస్తుంది. కానీ పూతలపట్టు మండలం పేటపల్లి గ్రామ సమీపంలోని ఒక మామిడి తోటలో డిసెంబర్ మొదటిలోనే పూత విరగబూసింది. తొందరపడి ఓ కోయిల ముందే కూసింది... అన్న సినీ పాటకు అనుగుణంగా ఉంది. ఈ మార్గంలో వచ్చి పోవు రైతులు ప్రజలు పూతను ఆహ్లాదకరంగా తిలకిస్తున్నారు. ప్రస్తుతం కురుస్తున్న పొగ మంచు కారణంగా పూత నిలుస్తుందో లేదో అన్న అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

టిడ్కో.. ఎప్పటికో..?

- ఈ సంక్రాంతికీ లేన్నట్టేనా..
- టిడ్కో ఇండ్ల కోసం ఎదురుచూపులు
- బ్యాంకుల నుంచి రుణాలు చెల్లించాలని నోటీసులు
- ఆందోళనలో లబ్ధిదారులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

ఇదిగో.. అదిగో.. అంటూ ఎదురుచూస్తేనే ఉన్న టిడ్కో ఇండ్లకు ఈ సంక్రాంతికీ మోక్షం లభించే అవకాశం లేన్నట్లే అని తెలుస్తోంది. టిడ్కో ఇండ్ల లబ్ధిదారులు డిపాజిట్లు చెల్లించి సొంత ఇంటికి నోచుకోక వేలకువేలు అద్దెలు చెల్లిస్తూ అద్దె ఇళ్లలోనే ఉండాల్సి వస్తోంది. టిడ్కో నివాసాల కోసం బ్యాంకుల నుండీ పొందిన రుణాలకు చెల్లించాలంటూ బ్యాకర్ల నుంచి లబ్ధిదారులకు నోటీసులు అందడంతో వారు ఆందోళనకు గురవుతున్నారు.

గతంలో తెలుగుదేశం ఇండ్లు లేని నగరవాసుల కోసమంటూ చిత్తూరు నగర సమీపంలోని పూనేపల్లి వద్ద మూడు ఎకరాల స్థలంలో జీ ప్లెస్ 4 టిడ్కో ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. 365, 430 చదరపు గజాల్లో సింగిల్ బెడ్‌రూం, డబుల్‌బెడ్‌రూం నివాసాలను అందిస్తామంటూ 430 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి రూ.50వేల బ్యాంకు డిపాజిట్ల రూపంలో కట్టించుకున్నారు. అలాగే టిడ్కో ఇల్లు సొంతం చేసుకొనేందుకు బ్యాంకుల నుండీ రూ.3 లక్షల నుండీ 5 లక్షల వరకు లబ్ధిదారులకు రుణాలు ఇప్పించారు. తెలుగుదేశం పాలనలో టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందించాలని నిర్మాణాలను చకచకా పూర్తి చేశారు. అయితే ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో కొన్ని గృహనిర్మాణాలు ఆగిపోయాయి. ఎన్నికల్లో జగన్ ప్రభుత్వం అధికారంలోకి వాచ్చక టిడ్కో గృహాల పథకం అటకెక్కకింది.

గత ప్రభుత్వం ఇచ్చింది తామే పూర్తిచేసి టిడ్కో గృహాలను ప్రారంభిస్తామని పదేపదే ఊరించి ఇవ్వకుండా ఊసూరుమనిచారు. గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అనూహ్య విజయం సాధించడంతో టిడ్కో లబ్ధిదారుల సొంత ఇంటికళ ఆశలు చిగురించాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అసంపూర్ణంగా ఉన్న టిడ్కో ఇండ్లను పూర్తిచేసి లబ్ధిదారులకు అప్పగిస్తామంటూ రెండేళ్లుగా చెప్పుకుంటూ వస్తోంది.

పూనేపల్లి వద్ద అసంపూర్ణంగా ఉన్న టిడ్కో గృహాల నిర్మాణాని టిడ్కో కార్పొరేషన్ ఛైర్మన్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పదేపదే పరిశీలిస్తూ నేడు, రేపు అంటూ కాలం వెల్లదీస్తున్నారు. టిడ్కో ఛైర్మెన్ సంక్రాంతి లోపు ఎట్టి పరిస్థితుల్లో లబ్ధిదారులకు ఇళ్లను అప్పగిస్తామని ప్రకటించినా ఈ సంక్రాంతి కూడా టిడ్కో గృహాలకు మోక్షం లభించేలా లేదు. మరో వైపు బ్యాంకుల నుండీ స్వంత ఇంటి కోసం రుణం పొందిన లబ్ధిదారులు వడ్డీలు చెల్లించాలంటూ బ్యాంకు నోటీసులు అందుకోవాల్సి వస్తోంది. నగరపాలక సంస్థ అధికారులు మాత్రం పూనేపల్లి వద్ద నిర్మిస్తున్న టిడ్కో పథకం ఇండ్ల నిర్మాణం దాదాపు అన్ని వసతులతో పూర్తి చేసినట్లు ప్రకటిస్తూ ప్రభుత్వం లబ్ధిదారులకు ఇండ్లను అప్పగించేందుకు ఇదిగో అదిగో అంటూ కాలయాపన చేస్తోంది. వేలకువేలు అద్దెలు చెల్లించలేక అల్లాడుతున్నామని వీలైనత త్వరగా అప్పగించి అద్దెల భారం తగ్గించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

విధుల పట్ల నిబద్ధతతో పనిచేయండి

- ప్రతి 15 రోజులకూ ఒకసారి సమీక్ష
- ఉద్యోగులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు: కడ పీడీ

ప్రజాశక్తి- కుప్పం: ప్రభుత్వ ఉద్యోగులు తమ విధుల పట్ల నిబద్ధతతో పనిచేయాలని విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ స్పష్టం చేశారు. కుప్పం కడ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాలకు సంబంధించిన వ్యవసాయ, ఉద్యాన, పట్టు, పశుసంవర్ధక శాఖ అధికారులతో పీడీ సమావేశమయ్యారు. కుప్పం నియోజకవర్గంలో శాఖల వారీగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి పీడీ సమగ్రంగా చర్చించారు. ఇకపై ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని సమావేశానికి వచ్చేటప్పుడు పూర్తి డేటాతో రావాలని పీడీ పేర్కొన్నారు. అధికారులు నిత్యం రైతులకు అందుబాటులో ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి రైతులకు తెలియజేసి తద్వారా వారి లబ్ధిపొందే విధంగా చేయాలన్నారు. కుప్పం నియోజకవర్గంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి చేయూత నివ్వడం జరుగుతుందని భవిష్యత్తులో పాల ఉత్పత్తి మరింత పెరగాలన్నారు. వ్యవసాయశాఖ పనితీరు బాగుందంటూ కుప్పం వ్యవసాయశాఖ అధికారి ఫయాజ్ బాషను పీడీ అభినందించారు. అదేవిధంగా నియోజకవర్గంలో వెటర్నరీశాఖ పనితీరుపై పీడీ అసంతృప్తి వ్యక్తం చేశారు. రైతులకు నూతన సాంకేతిక పరిజ్ఞానం అందించి, పెట్టుబడులు తగ్గించి రైతుల ఆదాయమార్గాలు పెంచలన్నారు. ఇకపై ప్రతి ఆర్ఎస్‌కే సిబ్బంది వారి యాక్షన్ ప్లాన్‌తో సమావేశాలకు రావాలన్నారు. వ్యవసాయాన్ని రైతులకు లాభసాటిగా మార్చేందుకు సీఎం చంద్రబాబు ఎంతగానో కృషి చేస్తున్నారని అయితే ప్రభుత్వ ఆశయాలను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వ ఉద్యోగులపై ఉందన్నారు. అగ్రికల్చర్, హార్టికల్చర్, సెరికల్చర్, పశుసంవర్ధక శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని పీడీ పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాజు, ఏపీఐఐసి డైరెక్టర్ ప్రేమ్‌కుమార్, మండలాల అధ్యక్షుడు రాజగోపాల్, జనసేన నేత నరేష్, రెస్కో డైరెక్టర్ తులసినాథ్, కడ సభ్యులు సుగుణమ్మ, సతీష్, ఏడి మోహన్‌బాబు, ఆర్టికల్చర్ అధికారిని పల్లవి, వ్యవసాయ అధికారి ఫయాజ్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఉద్యోగులు

భళా..'బాహుబలి' ..!

షార్‌లో సంబరాలు...

రాకెట్ విజయవంతంతో షార్‌లో సంబరాలు

ప్రజాశక్తి -సూళ్లూరుపేట: ఇస్రో చేపట్టిన బాహుబలి రాకెట్ ఎల్‌విఎం3ఎం6 ప్రయోగం విజయవంతమైంది. బుధవారం ఉదయం 8.55 గంటలకు శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ రెండో లాంచ్ ప్యాడ్ నుంచి ఇస్రో ఈ బాహుబలి రాకెట్ లాంచ్ వెహికల్ మార్క్ 3 ఎం 6 విజయవంతంగా ప్రయోగించింది. అమెరికాకు చెందిన భారీ కమ్యూనికేషన్ ఉపగ్రహం బ్లూ బర్డ్‌బ్లాక్ 2ను రాకెట్ మోసుకెళ్లింది. 15.30 నిమిషాల్లో మూడు దశల్లో రాకెట్ ప్రయోగం విజయవంతం అయింది. అమెరికాకు చెందిన ఏఎస్టి స్పేస్ మొబైల్ సంస్థ తో కలిసి ఇస్రో వాణిజ్య విభాగం న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ ఈ ప్రయోగాన్ని నిర్వహించింది. సుమారు 6,100 కిలోల బరువున్న ఈ ఉపగ్రహం ఇస్రో ఇప్పటివరకు ప్రయోగించిన అత్యంత బరువైన వాణిజ్య పేలోడ్ గా రికార్డుసృష్టించింది. దీంతో ఇస్రో కేంద్రంలో సంబరాలు మొదలయ్యాయి. భవిష్యత్తులో మరిన్ని వాణిజ్య ప్రయోగాలు చేపడతామని ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి.నారాయణన్ చెప్పారు. ప్రయోగం విజయవంతం కావడానికి అహర్నిశలు కషిచేసిన శాస్త్రవేత్తలను ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి.నారాయణన్ అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. తిరుపతి ఎంపి మద్దిల గురుమూర్తి, శ్రీసిటీ ఎండి డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అభినందనలు తెలిపారు.

ట్రైనింగ్ ప్రక్రియను పరిశీలించిన ఎస్పీ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: 2025 బ్యాచ్ స్టైపెండరీ కేడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్లకు 22వ తేదీ నుండి ప్రారంభమైన 9 నెలల శిక్షణ ప్రక్రియలను జిల్లా ఎస్పీ తుషార్ డూడి బుధవారం పరిశీలించారు. జిల్లా పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో ట్రైనీలకు జరుగుతున్న ఇండోర్ క్లాసు రూమ్‌ను పరిశీలించారు. ఎస్పీ ట్రైనీలతో మాట్లాడి వారి శిక్షణపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఇండోర్ క్లాస్ రూమ్‌లో జరుగుతున్న శిక్షణ విధానాలను పరిశీలించి, బోధనా విధానం, హాజరు, డిసిప్లిన్ శిక్షణలో ఉపయోగిస్తున్న పరికరాలు, సిలబస్ అమలుపై అధికారులకు పలు సూచనలు చేశారు. పోలీస్ శిక్షణ అనేది కేవలం ఉద్యోగానికి మాత్రమే కాకుండా ప్రజాసేవకు పునాది అని పేర్కొన్నారు. శిక్షణ కాలాన్ని సద్వినియోగం చేసుకొని, శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం, చట్టాలపై అవగాహన, క్రమశిక్షణ, నైతిక విలువలను అలవర్చుకోవాలని సూచించారు. ప్రజలతో మర్యాదగా వ్యవహరించడం, విధినిర్వహణలో నిబద్ధత, నిజాయితీ కలిగి ఉండాలన్నారు. డిటిసి డీఎస్పీ జె.రాంబాబు, డిటిసి ఇన్స్పెక్టర్ అమరనాథ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

వెంకన్నసేవలో పివి.సింధు

ప్రజాశక్తి -తిరుమల

తిరుమల వెంకటేశ్వర స్వామిని బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పివి సింధు దర్శించుకున్నారు. వివాహమై ఏడాది పూర్తయినందున శ్రీవారిని దర్శనానికి వచ్చానని తెలిపారు.ఆమె మీడియాతో మాట్లాడుతూ.. బ్యాడ్మింటన్ రంగంలో బాగా రాణించాలని వేడుకున్నానని, వచ్చే ఏడాది ఇండోనేషియా, మలేషియా, ఇండియాలో టోర్నమెంట్లు ఉన్నాయని తెలియజేశారు. విశాఖలో అకాడమీ నిర్మాణం జరుగుతోందని.. మంచి పేరు రావాలని ప్రార్థించానని పివి సింధు పేర్కొన్నారు.

ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు

కుప్పంలో..

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం: మండల కేంద్రమైన ఎస్ఆర్ పురం తహశీల్దార్ కార్యాలయంలో ముందస్తు క్రిస్మస్‌ను కలిసి తహశీల్దార్ లోకనాథ పిళ్లై డిప్యూటీ తహశీల్దార్ త్యాగరాజ్ కార్యాలయ సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకుని ముందస్తు క్రిస్మస్‌ను ఘనంగా నిర్వహించారు. మతాలకు అతీతంగా ఇలా ఒకే కార్యాలయంలోని సిబ్బంది కలిసిమెలిసి ఇలా పండగ వాతావరణంలో క్రిస్మస్ జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు. కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్‌పురంలో..

కార్వేటినగరం: ఏసుక్రీస్తు బోధన అందరికీ ఆదర్శమని కళాశాల డైరెక్టర్ దిలీప్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రధానోపాధ్యాయురాలు హేమలత, ఉపాధ్యాయులు సౌమ్య, కల్పన, శ్రీవల్లి, ఝాన్సీ, నాగభూషణం పాల్గొన్నారు.

కుప్పం: బీసీఎన్ విద్యాసంస్థల అధినేత బీసీ నాగరాజ్, బీసీఎన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కుప్పం షాలోమ్ చర్చిలో ముందస్తు క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వందమంది నిరుపేద క్రిస్మస్ సోదరులకు క్రిస్మస్ పండుగకు అవసరమైన నిత్యావసర వస్తువులను అందజేశారు. సొసైటీ సెక్రటరీ ఎస్. సాగర్‌రాజ్, చర్చి ఫాదర్ సుబ్రహ్మణ్యం, కుప్పం డిగ్రీ కాలేజీ అధ్యాపకులు పార్టిటస్, పిఆర్‌ఓ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

రామకుప్పం : మండల పరిధిలోని రాజుపేటలోని గ్రీన్ వ్యాలీ పబ్లిక్ స్కూల్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. జెర్మియా చర్చ్ ఫాదర్ వజ్రం ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు చేపట్టారు. ఫాదర్ వజ్రం ప్రార్థనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు. ఫౌండర్ నందిని మంజునాథ్, ప్రిన్సిపల్ జ్యోతీశ్వర్ గాంధీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్వేటినగరంలో..

గంగాధర నెల్లూరు: మండలంలోని ఎట్టేరి శ్రీ భానోదయ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్, శ్రీ భానోదయ సిబిఎస్ ఈ స్కూల్‌లో విద్యార్థులు కలిసి క్రిస్మస్ వేడుకలు వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు క్రిస్మస్ తాత, శాంటా క్లాజ్ వేషధారణ ధరించి నృత్యాలతో అలరించారు. విద్యాసంస్థల ఛైర్మన్ నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ లావణ్య కేక్ కట్ చేసి ప్రీ క్రిస్మస్ సంబరాలు చేసుకున్నారు.

జీడీ నెల్లూరులో..

వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కన్స్యూమర్ కమిషన్ ఇన్‌ఛార్జి ప్రెసిడెంట్ సలీం

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

వినియోగదారుల హక్కులు, చట్టాల గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కన్స్యూమర్ కమిషన్ ఇంచార్జ్ ప్రెసిడెంట్ సలీం పేర్కొన్నారు. బుధవారం చిత్తూరు పట్టణంలోని కన్నన్ కళాశాల ఆవరణలో జాతీయ వినియోగదారుల రక్షణచట్టం 2025 సందర్భంగా సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో డీఎస్‌ఓ శంకర్, ఎస్ఎస్‌పిఓ వెంకట రమణ పాల్గొన్నారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథి సలీం మాట్లాడుతూ మోసపూరిత ప్రకటనల పట్ల వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని, వినియోగదారుల సంక్షేమం కోసం వారికి అవగాహన కల్పించడం కోసం వారి హక్కులను గుర్తు చేయడం కోసం ప్రతిఏటా డిసెంబర్ 24న జాతీయ వినియోగదారుల దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. జాతీయ వినియోగదారుల వారోత్సవంలో భాగంగా ఈనెల 19వ తేదీన కన్నన్ ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయిలో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అలాగే తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో ఒక్కొక్క విభాగం నుండి ప్రథమ బహుమతి రూ.5వేలు, ద్వితీయ బహుమతి రూ.3వేలు తృతీయ బహుమతి రూ.2వేలు బహుకరించారు. ఉన్నత పాఠశాల నుంచి 12 బహుమతులు జూనియర్ కళాశాల నుంచి 12 బహుమతులు జిల్లా స్థాయిలో అందజేయడం జరిగింది. లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ రమాదేవి, కన్నన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ మౌలా, కన్నన్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోమల, పివికేఎన్ డిగ్రీ కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.నాగేంద్ర, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ చిత్తూరు సప్ప శ్రీనివాస్, ఏవో డిటిసిఈ చక్రపాణి, చిత్తూర్ అర్బన్ తహశీల్దార్ కులశేఖర్, చిత్తూరు రూరల్ తహశీల్దార్ బి.కళ్యాణి, సమగ్ర శిక్ష అసిస్టెంట్ కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ బి.మధుసూదన్ నాయుడు, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్ చిత్తూరు బి.అరుణ్ కుమార్, ఏవో డిటిసిపి చక్రపాణి పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో 'ముస్తాబు'

ప్రజాశక్తి- సోమల: మండలంలోని పలు పాఠశాలల్లో ముస్తాబు కార్యక్రమం బుధవారం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా నెల్లిమంద ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య ముస్తాబు కోసం అద్దం, దువ్వెన, సోపులు, పౌడర్, శానిటైజర్ ముస్తాబు టేబుల్‌పై ఉంచగా విద్యార్థులు వాటిని చక్కగా ఉపయోగించుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నప్పటినుండే పరిశుభ్రత అలవాటు కావాలని ప్రభుత్వం ముస్తాబు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని, విద్యార్థులు పాఠశాలలో ఏర్పాటు చేసిన ముస్తాబు వస్తువులను ఉపయోగించుకొని తల దువ్వుకోవడం, చేతులు పరిశుభ్రంగా కడుక్కోవడం, గోర్లు కత్తిరించుకోవడం చేస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు ఆరోగ్యం పట్ల పరిశుభ్రత పట్ల అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

తవణంపల్లి: మండలంలోని వెంగంపల్లి గ్రామంలో పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నక్కల ప్రభాకర్ రెడ్డి చదివిన ప్రభుత్వ పాఠశాలలో ముస్తాబు కార్యక్రమంను మండల అదనపు విద్యాశాఖ అధికారి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మన్యం కలెక్టర్ తల్లిదండ్రులు మణెమ్మ, ధోయస్వామిరెడ్డి ప్రారంభించారు. మోహన్ రెడ్డి మాట్లాడుతూ మన్యం జిల్లా కలెక్టర్ ప్రారంభించిన ముస్తాబు కార్యక్రమం ఆయన చదువుకున్న ఇదే పాఠశాలలో ప్రారంభం కావడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణలో పరిశుభ్రత ఎంత ముఖ్యమో ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు అవగాహన పొందుతారని అన్నారు. పిఆర్‌టియూ మండలాధ్యక్షులు బాలచంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్ భాస్కర్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి, సర్పంచ్ ఎన్.రాజేశ్వరమ్మ, ఉప సర్పంచ్ ఎం.ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

సోమలలో..

గంగాధర నెల్లూరు: మండలంలోని ముక్కళత్తూరు జడ్పీ హైస్కూల్లో ముస్తాబు కార్యక్రమాన్ని డిఆర్‌డిఏ పీడీ శ్రీదేవి పరిశీలించారు. పీడీ మాట్లాడుతూ పిల్లల్లో మనోధైర్యాన్ని నింపేందుకే ముస్తాబు కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం రాష్ట్రమంతటా ప్రవేశపెట్టిందని, దీనిని పిల్లలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎంపీడీవో మనోహర్ గౌడ్, హెచ్ఎం, టీచర్లు పాల్గొన్నారు.

జీడీ నెల్లూరులో..

తవణంపల్లిలో..

'అవర్స్ యూనిటి' యాప్ లోగో ఆవిష్కరణ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: సాంకేతిక పరిజ్ఞానం సామాన్యులకు సైతం చేరువవుతోంది. ఆధునిక ప్రజల అవసరాలను తీర్చే సరికొత్త అవర్స్ యూనిటీ యాప్ అందుబాటులోకి వచ్చింది. స్మార్ట్ ఫోన్లో 'అవర్స్ యూనిటి' అనే యాప్‌ను డౌన్ లోడ్ చేసుకుంటే పలు సేవలను ఇందులోనే వేగంగా పొందవచ్చు. ఈ నేపథ్యంలో ఈ అవర్స్ యూనిటి యాప్ లోగోను చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమల్ల ప్రసాదరావు బుధవారం వారి కార్యాలయంలో ఆవిష్కరించి అవర్స్ యూనిటి యాప్ రూపకర్తను ఆయన అభినందించారు. కొత్తగా రూపొందించిన ఈ యాప్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా సేవలందించనుందని, వినియోగదారులకు కావలసిన ఆహార పదార్థాలు, ఫ్యాషన్ డెలివరీ, గృహాలకు సంబంధించిన ప్లంబర్, ఎలక్ట్రీషియన్, సురక్షితమైన రవాణాకు సంబంధించిన అన్ని సేవలను ఈ యాప్ ద్వారా సులభంగా వేగంగా పొందవచ్చు అని తెలిపారు.

పిహెచ్‌సిల్లో కడ పీడీ తనిఖీలు

ప్రజాశక్తి-శాంతిపురం: మండలంలోని రాళ్ళబూదుగురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, శాంతిపురంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆకస్మిక తనిఖీలో భాగంగా ఆరోగ్య కేంద్రం పరిసరాలను కడ పీడీ పరిశీలించారు. అనంతరం ఆసుపత్రిలో అందించే వైద్యసేవలు, తదితర అంశాలపై చర్చించారు. పీడీ మాట్లాడుతూ వైద్యసేవల నిమిత్తం వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన నిధులను కడ ద్వారా విడుదల చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పివి.నాగరాజు, విజయరామిరెడ్డి, ఆర్ఎస్.మని, జయరాజు, కుమార్, మంజునాథ్, శ్రీనివాసులు, నాగభూషణం పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంకండి

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి: ఎమ్మెల్సీ శ్రీకాంత్

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శ్రీకాంత్

ప్రజాశక్తి- కుప్పం: త్వరలో జరగనున్న స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పిలుపునిచ్చారు. కుప్పం మున్సిపాలిటీ పరిధిలో టిడిపి 14అనుబంధ కమిటీలకు సంబంధించి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌చైర్మన్ మునిరత్నం మాట్లాడుతూ.. టిడిపి శ్రేణులు సమన్వయంతో ముందుకు సాగి తమ గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేసేందుకు పార్టీ శ్రేణులు నిరంతరం కృషి చేయాలని గ్రామంలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి తప్పక గుర్తింపు లభిస్తుందన్నారు. కుప్పం మున్సిపల్ ఎన్నికల్లో 100 శాతం కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ పని చేయాలని, స్థానిక సంస్థలు మున్సిపల్ ఎన్నికల్లో 100శాతం విజయం సాధించి సీఎం చంద్రబాబుకు కానుకగా ఇద్దామన్నారు. కార్యక్రమంలో చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, రెస్కో ఛైర్మెన్ ప్రతాప్, మున్సిపల్ అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, నాలుగు మండలాల అధ్యక్షులు రాజగోపాల్, ఉదయ్, సుబ్బు, వెంకటరమణ పాల్గొన్నారు.

పెద్దిరెడ్డి సుడిగాలి పర్యటన

ప్రజాశక్తి- సోమల: పుంగనూరు ఎమ్మెల్యే, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి బుధవారం సదుం మండలంలోని ఆరు పంచాయతీలలో సుడిగాలి పర్యటన చేశారు. ఆయనకు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఎర్రాతివారిపల్లె, జోగివారిపల్లె, రెడ్డివారిపల్లి, పాలెమంద, ఊటుపల్లి, సదుం పంచాయతీలలో పర్యటించారు. ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించిన వైసిపి కార్యకర్తల కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి భరోసా ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో మాట తప్పడం వల్ల ప్రజల విశ్వాసాన్ని కోల్పోతున్నారని, రానున్న అసెంబ్లీ ఎన్నికలలో కచ్చితంగా వైసిపి విజయం సాధించి మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా వస్తారని అన్నారు. సూపర్ సిక్స్ అమలు చేయడంలో చెప్పిన విధంగా కాకుండా నిజమైన లబ్దిదారులకు అన్యాయం చేస్తున్నారని, ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. అనంతరం ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు.

రైతులు ఈ పంటలో నమోదు చేసుకోవాలి

కుప్పం వ్యవసాయ అధికారి ఫయాజ్ బాష

ప్రజాశక్తి -కుప్పం: ప్రభుత్వ రైతు సంక్షేమ పథకాలు అందాలంటే ప్రతిరైతు ఈ పంటలో నమోదు చేసుకోవాలని కుప్పం వ్యవసాయ అధికారి ఫయాజ్ బాష పేర్కొన్నారు. కుప్పం మండల పరిధిలో అన్నదాత సుఖీభవ రైతులు 12763 మంది ఉన్నారని వారందరూ ఈ పంటలో నమోదు చేసుకోవాలన్నారు. రైతులు ఏవైతే పంటలు సాగు చేస్తున్నారో దాన్ని నమోదు చేసుకుంటేనే ప్రభుత్వ రాయితీలు అందుతాయన్నారు. రాబోయే సీజన్లో యూరియా డిమాండ్ ఎక్కువగా ఉంటుందని ఎంతమంది రైతులు ఈ పంటలో నమోదు చేసుకుంటారో దాని ఆధారంగా ప్రభుత్వం ఎరువులను పంపిణీ చేస్తున్నారు. ఈ పంటలో గాని ఆంధ్రప్రదేశ్ ఫార్మర్ రిజిస్ట్రీ, ఏపీ ఎయిమ్స్ లో గాని రైతులు తమ పేర్లను రైతుసేవ కేంద్రాల్లో నమోదు చేసుకోవాలన్నారు. ప్రతి నాలుగు నెలలకు ఒకసారి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 2000, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఐదువేల రైతుల ఖాతాలో పడాలంటే రైతులు అధికారికంగా నమోదు చేసుకోవాలన్నారు.

యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలి

ఎంపిని కోరిన వైసిపి నేతలు

ప్రజాశక్తి - రొంపిచర్ల: ఉన్నత విద్య, ఇంజినీరింగ్ చదువుకొని ప్రస్తుతం ఉద్యోగాలు రాని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వైఎస్ఆర్‌సిపి జిల్లా కార్యదర్శి కోట వెంకటరమణ రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిని కోరారు. బుధవారం తిరుపతిలోని ఎంపీ కార్యాలయంలో కలిసి మాట్లాడారు. రొంపిచర్ల మండలంలోని బొమ్మయ్యగారిపల్లె గ్రామపంచాయతీ సర్వర్‌పేటలో ఇంజనీర్ చదువుకొని ఉద్యోగాలు రాక ఇబ్బంది పడుతున్న నిరుద్యోగులు కష్టాలు పడుతున్నారని ఎంపీ దృష్టికి తీసుకువెళ్లారు. ఎంపీ స్పందిస్తూ 15 రోజులలో ఉద్యోగాలు తీసి ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఎంపీని కలిసిన వారిలో వైఎస్ఆర్‌సిపి నాయకులు సైఫుల్లా ఖాన్, ముజీబ్, మస్తాన్, కిషోర్, జకాజ్, రియాజ్, బావాజీ తదితరులు ఉన్నారు.

రెవెన్యూ సమస్యలు పరిష్కరించండి..!

ప్రజాశక్తి- రామకుప్పం: మండలంలోని విజలాపురం పరిధిలో రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ మునస్వామి, స్థానిక టిడిపి నేతలతో కలిసి తహశీల్దార్ కలెక్టర్‌కు విన్నవించారు. బుధవారం ఎమ్మార్వో కార్యాలయంలో భూసమస్యలపై సమీక్షించారు. గత ప్రభుత్వంలో చేసిన తప్పిదాలను, ఆన్‌లైన్ రికార్డుల పరిశీలించాలన్నారు. ఒకరి భూమి మరొకరికి, పేర్లు మారడం తదితర వాటిని పరిశీలించి నిరుపేదల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెంకట్రామ గౌడ, మాజీ సర్పంచులు శ్రీనివాసులురెడ్డి,రామ్మూర్తి, జయశంకర్, రామకృష్ణప్ప, రెస్కో డైరెక్టర్ మనోహర్, అల్లిశేన్ పాల్గొన్నారు.

గువ్వల రమేష్‌రెడ్డి ఎన్నిక పట్ల సంబరాలు

ప్రజాశక్తి- చౌడేపల్లి: తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులుగా గువ్వల రమేష్ రెడ్డి (బిట్టి) ఎన్నిక పట్ల ఆ పార్టీ శ్రేణులు చౌడేపల్లిలో సంబరాలు చేసుకున్నారు. ఇటీవల రాష్ట్ర అధిష్టానం చౌడేపల్లి మండలం అధ్యక్ష పదవికి ఇద్దరు వ్యక్తులను ప్రకటిస్తూ ఐ.వి.ఆర్.ఎస్ ద్వారా ఓటర్లను ఆహ్వానించింది. వారిలో గువ్వల రమేష్ రెడ్డికి అత్యధికంగా ఓట్లు రావడంతో మండల పార్టీ అధ్యక్షుడు అయ్యారు. దీంతో తెలుగుదేశం పార్టీ నాయకులు స్థానిక బస్టాండ్‌లో బాణాసంచా పేల్చి అభిమానాన్ని చాటుకున్నారు. నాయకులు ఆవుల రామచంద్రయ్య, పూల చంద్రమౌళి, జంపాల శ్రీనివాసులు, పవన్ కుమార్, గిరి నాయుడు, ప్రభాకర్, రాయల్ కుమార్‌రెడ్డి, కళ్యాణ్ చంగల్ రాయుడు, ఆమినిగుంట శంకర పాల్గొన్నారు.

దంత సంరక్షణ ఆరోగ్యానికి రక్ష

ప్రజాశక్తి- కార్వేటినగరం: దంత సంరక్షణ ఆరోగ్యానికి రక్షణ అని శ్రీసాయిదీప డెంటల్ హాస్పటల్ వైద్యులు డాక్టర్ రూపిణి అన్నారు. బుధవారం శ్రీకృష్ణదేవరాయ విద్యాసంస్థలో సాయిదీప డెంటల్ ఆస్పత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. వైద్యులు రూపిణి మాట్లాడుతూ విద్యార్థి దశనుండే దంతాల శుభ్రత, ఆహార అలవాట్ల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులకు దంత సమస్యలు వల్ల కలిగే అనర్థాలను వివరించారు. పాఠశాల కరస్పాండెంట్ దిలీప్‌కుమార్, ధనంజయరెడ్డి, వెంకటేష్, పురుషోత్తం, ప్రధానోపాధ్యాయులు హేమలత పాల్గొన్నారు.

రబీపై జిల్లాస్థాయి శిక్షణ

ప్రజాశక్తి- చిత్తూరు (యాదమరి): చిత్తూరు వారి కార్యాలయంలో బుధవారం జిల్లా వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో వ్యవసాయ ఈ పంట రబీ 2025-26 జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి, డివిజన్ స్థాయి మాస్టర్ ట్రైనర్లు రబీ 2025-26లో ఈ పంట నమోదులో పాటించవలసిన మార్గానిర్దేశకాలు, జాగ్రత్తల గురించి జిల్లాలోని సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమంలో ఉపదేశించిన మార్గానిర్దేశకాలను అనుసరించి ఈ పంట నమోదును చేయవలసినదిగా జిల్లా వ్యవసాయ అధికారి, చిత్తూరు వారు క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమములో వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

నష్టపరిహారం పొందే హక్కు ఉంది

ప్రజాశక్తి -విజయపురం (నగరి): నష్టపరిహారం పొందే హక్కు వినియోగదారునికి ఉందని నగరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్ తెలియజేశారు. బుధవారం కళాశాలలో కన్స్యూమర్ క్లబ్ విభాగం ఏర్పాటుచేసిన జాతీయ వినియోగదారుల దినోత్సవం సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ఆన్‌లైన్ వ్యాపారాలు ఎక్కువయ్యాయన్నారు. నమ్మకమైన, ప్రభుత్వ గుర్తింపు పొందిన వెబ్సైట్స్ ద్వారానే ఆన్లైన్లో వస్తువులను, సేవలను పొందాలని, లేదంటే మోసపోయే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. వినియోగదారుడు కాని వ్యక్తి ఉండరని కావున జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో వినియోగదారుల కోర్టుల గురించి, వాటి విధి, విధానాల గురించి అవగాహన పెంచుకోవాలని సూచించారు. వినియోగదారుల కోర్టులు సులభమైన విధివిధానాలను అవలంబిస్తాయని స్వయంగా మన కేసును మనమే వాదించుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ధర, నాణ్యత, పరిమాణం విషయంలో వినియోగ దారులు నష్టానికి, మోసానికి గురికాకుండా చట్టం మనకు రక్షణ కల్పిస్తుందన్నారు. ఐక్యూ కోఆర్డినేటర్ రామాంజులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ గోపి, జేకేసీ మెంటార్ లాల్‌బాషా, అధ్యాపకులు హరికృష్ణ, కిరణ్‌కుమార్, జ్యోతి పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల జోలికి వెళ్లొద్దు..

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: కేంద్ర యువజన సంక్షేమ శాఖ, నిఫుమా ఫౌండేషన్ వారు సంయుక్తంగా స్థానిక గ్రీమ్స్ పేట్, మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలో బుధవారం మాదక ద్రవ్యాల వ్యసనం, చరవాణి వ్యసనం, మానసిక ఆరోగ్యంపై 200 మంది విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు మోహన్ తెలిపారు. నిఫుమా ఫౌండేషన్ కోఆర్డినేటర్ హరీష్ కేంద్రప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. రెడ్ క్రాస్ జిల్లా కోఆర్డినేటర్ వి.చిరంజీవి, ప్రభుత్వ ఆసుపత్రి నుంచి డాక్టర్ సుబ్రమణ్యం, డాక్టర్ చేతన్, మానసిక ఆరోగ్యంపై అవగాహన ఇచ్చి ఆరోగ్య సూత్రాలను వివరించారు. నిఫుమా ఫౌండేషన్ ప్రతినిధులు సాయి గిరీష్ పాల్గొన్నారు.

ప్రతి గ్రామంలోనూ మౌలిక వసతులు

ప్రజాశక్తి- కుప్పం: ప్రతి గ్రామంలోనూ మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నిధులు మంజూరు చేస్తున్నారని, గ్రామాలను అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు రాజగోపాల్ పేర్కొన్నారు. కుప్పం మండలం మొట్ల చేను పంచాయతీ ఇందిరానగర్ కాలనీలో పది లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులను బుధవారం టిడిపి నేతలు పూజా కార్యక్రమాలు నిర్వహించే ప్రారంభించారు. మారుమూల గ్రామాల్లో సైతం అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతోందని గ్రామీణులు రాజకీయాల పక్కన పెట్టి తమ గ్రామాలను అభివృద్ధి చేసుకునేందుకు కలిసికట్టుగా ముందుకు సాగాలన్నారు. సీఎం చంద్రబాబు కుప్పంలో రాష్ట్రానికి అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నారని సీఎం అడుగుజాడల్లో నడిచేందుకు ప్రజలు స్వచ్ఛంధంగా టిడిపిలోకి రావాలని పిలుపునిచ్చారు. మాజీ ఎంపీపీ సాంబశివం, కడ సభ్యుడు రామచంద్ర, ఎంపిటిసి విభూషణ్, ఇంచార్జ్ మోహన్, పార్టీ అధ్యక్షుడు మనోహర్, చంద్ర ప్రకాష్ పాల్గొన్నారు.

పరిశుభ్రత పనుల పర్యవేక్షణ

ప్రజాశక్తి- రామకుప్పం: మండలంలోని పులిమడుగు తాండ గ్రామంలో పరిశుభ్రతపై ఎంపీడీవో లక్ష్మి కాంత్ బుధవారం పర్యవేక్షించారు. గ్రామంలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఇ -ఆటోలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారంతో ప్రజలు అనారోగ్యానికి గురవుతారని వెంటనే శుభ్రం చేసేలా పంచాయతీ సిబ్బంది కీ సూచించారు. ఇంటింటా చెత్త సేకరించి తడి చెత్త,పొడి చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించాలన్నారు. జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు కృష్ణా నాయక్, మునిరాజు నాయక్, చంద్రబాబు నాయక్, పంచాయతీ కార్యదర్శి శర్మ పాల్గొన్నారు.

మరుగుదొడ్లు నిర్మించాలని వినతి

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరు శాసనసభ్యులు ఎన్.అమర్నాథరెడ్డి ఆదేశాల మేరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ, పలమనేరు యార్డులో ప్రస్తుతం ఉన్న మరుగుదొడ్లు (సులబ్ కాంప్లెక్స్) కాక చింతపండు వ్యాపారస్తులకు వారి వ్యాపార ప్రాగణం నందు నూతన మరుగుదొడ్లు నిర్మించవలసినదిగా కోరుతూ చైర్మన్ కె.రాజన్నకు విన్నతిపత్రం అందజేశారు. వెంటనే స్పందించిన రాజన్న వ్యాపార ప్రాంగణంను పరిశీలించిన తగు చర్యలు చేపడుతామని తెలియజేశారు. వి.సంజీవ కుమార్, కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.



మురుగు మధ్యే చదువులు

మురుగు పక్కనే కూర్చొని చదువుకుంటున్న విద్యార్థినులు

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మురుగునీటి ప్రవాహం పక్కనే విద్యార్థినులు విద్యను అభ్యసిస్తూ నానా అవస్థలు పడుతున్నారు. కనీస మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈపాఠశాల ప్రాంగణంలో కాలువలు లేకపోవడంతో మురుగునీరు ప్రవహిస్తుండగా ఆ పక్కనే విద్యార్థినులు కూర్చుకొని పరీక్షలు రాయాల్సిన పరిస్థితి. పాఠశాలలో ఉన్న మరుగుదొడ్లు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నట్లు గతంలో మీడియా ద్వారా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ చర్యలు చేపట్టలేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తాగునీటి ట్యాంకు వద్ద పైపులు సరిగా అమర్చకపోవడంతోపాటు వ్యర్థాలు స్కూలు మధ్యగా ప్రవహించి మురుగు కాలువగా మారాయి. ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం పాఠశాలను సందర్శించి 247మంది ఉండగా 207మంది విద్యార్థినిలు హాజరయ్యారని గుర్తించారు. మరుగుదొడ్లపై ఉన్నతాధికారులకు నివేదిక పంపి త్వరలో మరమ్మతులు చేపడతామని హామీ ఇచ్చారు. మురుగునీటి కాలువ పక్కనే చదువుకోవాల్సి వస్తోందని, స్టడీ అవర్స్ సమయంలోనూ తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేశారు. పైపులు అమర్చి మురుగునీరు బయటకు వెళ్లేలా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంపిడిఓ

యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలి

ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్

ప్రజాశక్తి- బంగారుపాలెం

యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ అన్నారు. బుధవారం మండలంలోని బొమ్మాయిపల్లి పంచాయతీకి చెందిన మహాలక్ష్మి తులసి ఆధ్వర్యంలో వజ్రాలపురం వద్ద మినీ స్టేడియం ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగినది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలని ఉద్దేశంతో మూడు ఎకరాల స్థలంలో స్టేడియం ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ స్టేడియం వలన పలువురు క్రీడాకారులు తయారయ్యేందుకు వేదికయితుందని అన్నారు. మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, సింగల్ విండో చైర్మన్ హేమచంద్ర నాయుడు, బ్యాస్కెట్ బాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఎన్‌పి.జయప్రకాష్, టిడిపి అధ్యక్షులు ఎన్‌పి.ధరణిప్రసాద్, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ అమరావతి, ప్రధాన కార్యదర్శి బుసా జనార్ధన్ గౌడ్ పాల్గొన్నారు.

స్టేడియంకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే మురళీ మోహన్

జాతీయస్థాయి క్రీడలకు డీఎం.పురం విద్యార్థులు

ప్రజాశక్తి- కార్వేటినగరం: జాతీయ స్థాయి టెన్నీస్, వాలీబాల్ క్రీడాపోటీలకు నలుగురు డీఎం.పురం విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు నాధమునిరెడ్డి తెలిపారు. ఈనెల 25, 26, 27 తేదీలలో జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీలో జరిగే జాతీయ స్థాయి టెన్నీస్, వాలీబాల్ పోటీలకు పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులు వేదవల్లి, మహిత, చరణ్‌సాయి, హేమంత్‌లు పాల్గొంటారని వ్యాయామ సంచాలకులు కిషోర్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, కమిటీ చైర్మన్ తాగరాజు, వైస్ చైర్మన్ సంధ్యశేఖర్ అభినందించారు.

భూసమస్యల పరిష్కారం కోసమే రీ సర్వే

ప్రజాశక్తి- సోమల: రైతుల భూసమస్యల పరిష్కారం, సరిహద్దుల ఏర్పాటు, వివాదాలు, భూ రికార్డులను ఆధునీకరించడం వంటి రైతు భూసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం రీసర్వే కార్యక్రమాన్ని చేపట్టిందని దీన్ని రైతులు రెవెన్యూ అధికారులకు సహకరించి సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ మధుసూదన్, ఆర్ఐ కుద్బుతుల్లా కోరారు. గ్రామసభ నిర్వహణకు ముందు రెండు పంచాయతీలలో ప్రజాప్రతినిధులు, గ్రామస్తులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రీసర్వేపై ప్రజలకు, రైతులకు అవగాహన చైతన్యం కలిగించేందుకు గ్రామసభలు నిర్వహించామని తెలిపారు. రీసర్వే ప్రాజెక్టు ద్వారా భూ సమస్యలు గుర్తించి అవసరమైన చోట డ్రోన్ ద్వారా సర్వే చేసి ఈ కార్డులో వ్యత్యాసం ఉంటే ఫారం 10 ద్వారా దరఖాస్తు స్వీకరించి సమస్యలు పరిష్కారం చేయడం జరుగుతుందని ముఖ్యంగా రైతులకు క్యూ ఆర్ కోడ్‌తో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేయబడతాయని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటరమణ, వైస్ఎంపీపీ ప్రభాకర్, వీఆర్వో రెడ్డిప్రసాద్, పంచాయతీ కార్యదర్శి మణికుమార్, సర్వేయర్లు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

సూరయ్యగారిపల్లె వద్ద ర్యాలీ నిర్వహిస్తున్న తహశీల్దార్

అంగన్వాడీలకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ

ప్రజాశక్తి - రొంపిచర్ల: మండలంలోని అంగన్వాడీలకు 5జీ స్మార్ట్ సెల్ ఫోన్లు సిడిపిఓ వాణి శ్రీదేవి బుధవారం పంపిణీ చేశారు. గతంలో అంగన్వాడీలకు ఇచ్చిన ఫోన్లు సక్రమంగా పనిచేయడం లేదని, మొరాయిస్తున్నాయని వాటి స్థానంలో కొత్త ఫోన్లు ఇవ్వాలని అంగన్వాడీ టీచర్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. దీంతో ప్రభుత్వం మండలంలోని 37 అంగన్వాడీ కేంద్రాలకు అంగన్వాడీలకు కొత్త 5జి సామ్సంగ్ ఫోన్లు అందజేశారు. అంగన్వాడీ కేంద్రాలలో అమలు చేస్తున్న యాప్‌లలో సకాలం నమోదు చేయాలని సిడిపిఓ సూచించారు. సూపర్వైజర్ శిరీష, అంగన్వాడీలు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం


ఎస్ఆర్ పురంలో..

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం: జీడి నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం.థామస్, ఎమ్మెల్యే సతీమణి శాంతిరెడ్డి వివాహ వార్షికోత్సవం సందర్భంగా మండలం పుల్లూరు క్రాస్‌రోడ్డులో మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు, సాఫ్ట్‌వేర్ బాలు ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. సింగిల్ విండో ప్రెసిడెంట్ నిరంజన్ రెడ్డి, రాజేంద్రన్, హేమాద్రి యాదవ్, వెంకటాచలం, చందు, భూపతిరెడ్డి, గోవింద రెడ్డి పాల్గొన్నారు.

కార్వేటినగరం: కార్వేటినగరంలోని గాండ్లమిట్ట కూడలి వద్ద బుధవారం మ్మెల్యే డాక్టర్ వి.ఎం.థామస్, ఎమ్మెల్యే సతీమణి శాంతిరెడ్డి వివాహ వార్షికోత్సవం సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయల్ యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఎమ్మెల్యే సోదరులు ప్రధానకార్యదర్శి వి.రాజన్, సింగిల్ విండో అధ్యక్షులు మాదిరాజు జనార్ధన్ రాజు, బీసీ సంఘం అధ్యక్షులు రవి యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ రవికుమార్, గోవిందస్వామి, ధనంజయరాజు పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరు: జీడీ నెల్లూరు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ థామస్, శాంతిరెడ్డి 22వ పెళ్లిరోజు పురస్కరించుకొని మండలంలోని నేలేపల్లి పంచాయతీలో జిల్లా టిడిపి యాదవ సాధికారసమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ ఆధ్వర్యంలో ఓం శక్తి భక్తులకు అన్నదానం నిర్వహించారు.

జీడీ నెల్లూరులో..

ఉరుసు పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చిత్తూరు మండీ వీధి మసీదు ఉరుసు గంధం ఉత్సవాలకు సంబంధించి వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. బుధవారం చిత్తూరు ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గంధం ఉత్సవాల పోస్టర్లు ఆవిష్కరించి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు, ఉత్సవ నిర్వాహకులు ఉత్సవాలకు ఎమ్మెల్యేని ఆహ్వానించారు.

ఎంజీఆర్‌కు ఘననివాళి

ప్రజాశక్తి- విజయపురం (నగరి): తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, అన్నాడీఎంకే పార్టీ వ్యవస్థాపకులు ఎంజీ రామచంద్రన్ 38వ వర్ధంతి వేడుకలు మునిసిపల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. ఏఐఏడీఎంకె ఆంధ్ర రాష్ట్ర కార్యదర్శి వి.ఆంబ్రోస్ విల్సన్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఏఐఏడీఎంకె నాయకులు నగరి, కొత్తపేట, సత్రవాడ, చింతలపట్టెడ, ఏకాంబరకుప్పం ప్రాంతాల్లో ఎంజీఆర్ శిలావిగ్రహానికి, చిత్రపటాలకు పూలదండలు వేసి, పూజలు చేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. ముత్తుకుమరన్, బాబునాయుడు, గోవిందస్వామి, పాండు, కైలాసం, కెసీ షణ్ముగం, నటరాజన్, మోహన్‌రాజ్, మనోహర్, యువతనాయకుడు దీపన్ తదితరులు పాల్గొన్నారు.

క్రైం న్యూస్

ట్రాక్టర్‌ను ఢీకొన్న బెంగళూరు ఆర్టీసీ బస్సు

తృటిలో తప్పిన పెనుప్రమాదం

ప్రజాశక్తి- కార్వేటినగరం: చెరకు ట్రాక్టర్‌ను బెంగళూరు ఆర్టీసీ బస్సు ఢీకొన్న సంఘటన మండల పరిధిలోని చిన్నకనుమ వద్ద చిత్తూరు-పుత్తూరు జాతీయ రహదారిపై బుధవారం రాత్రి చోటు చేసుకుంది. ఏ ఎస్ఐ గోవిందస్వామి కథనం మేరకు వివరాలిలా.. బెంగళూరు నుంచి కేఎస్ ఆర్టీసీ బస్సు పుత్తూరుకు వెళుతూ పుత్తూరు వైపు నుంచి శ్రీరంగరాజపురం మండలంలోని ఎస్ఎన్.షుగర్ ఫ్యాక్టరీకి చెరకు లోడ్డుతో ఎదురుగా వస్తున్న చెరకు ట్రాక్టర్ను ఢీకొంది. దీంతో బస్సు డ్రైవర్ చిన్నపాటి గాయాలతో బయటపడ్డారు. బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు, ట్రాక్టర్ డ్రైవర్కు ఎలాంటి ప్రమాదం లేకపోవడంతో అక్కడి వారు ఊపిరి పీల్చుకున్నారు. ఈ సంఘటనపై ఇంతవరకు ఫిర్యాదు అందలేదని ఏఎస్ఐ గోవిందస్వామి తెలిపారు.

అయ్యో.. ఎంత పని చేసావు తల్లీ..

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: మండలంలోని తుంబకుప్పం గ్రామం భక్తిరెడ్డి చెరువులో గుర్తుతెలియని ఆడ శిశువు మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిసరాల్లో గమనించారు. శిశువు మృతదేహాన్ని వెలికి తీసి ఆడ శిశువుగా గుర్తించి ప్రసవం తర్వాత ఆడబిడ్డ అని చెరువులో పడేసినట్టు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

ఆక్రమణలు తొలగించండి : సిఐ

ప్రజాశక్తి- కార్వేటినగరం: జాతీయ రహదారిపై ఉన్న ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని కార్వేటినగరం సిఐ హనుమంతప్ప అన్నారు. బుధవారం కార్వేటినగరం, గాండ్లమిట్ట కూడలిలో తహశీల్దార్ నాగరాజు, ఎంపీడీవో చమద్రమౌళి, ఎస్ఐ తేజశ్వనీతో కలసి ఆక్రమణలపై సర్వే చేపట్టారు. సిఐ మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలు పెరిగిపోవడం వల్ల నిత్యం ట్రాఫిక్ సమస్యలు ఎక్కువయ్యాయని, రోడ్డును ఆక్రమించుకున్న దుకాణదారులు, ఇంటి యజమానులు వెంటనే స్వచ్ఛందంగా తొలగించాలని లేకుంటే అధికారుల సమక్షంలో తొలగించడం జరుగుతుందని హెచ్చరించారు. ఆర్ఐ సంరసింహులు, డిప్యూటీ ఎంపీడీవో మధుసూధన్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ రవిశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

బంగారమ్మ గుడి హుండీ ఆదాయం లెక్కింపు

ప్రజాశక్తి- కార్వేటినగరం: కార్వేటినగరంలోని శ్రీబంగారమ్మ అమ్మవారి హుండీ ఆదాయం లెక్కింపు బుధవారం ఆలయ అధ్యక్షులు ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రూ.1,89,480లు ఆదాయం వచ్చినట్లు ప్రసాద్ తెలిపారు. అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అధ్యక్షుడు ప్రసాద్ మాట్లాడుతూ బంగారమ్మ జాతరను పురస్కరించుకుని భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. జాతర వేడుకల్లో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పూర్తి భద్రత కల్పించి సీఐ హనుమంతప్ప, ఎస్ఐ తేజశ్వనికి కృత్ఞతలు తెలిపారు. ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, మధు సాయి పాల్గొన్నారు.

ఎస్సైని కలిసిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి- కార్వేటినగరం: కార్వేటి నగర్ సబ్ ఇన్స్పెక్టర్ తేజస్విని బుధవారం టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సింగిల్ విండో అధ్యక్షులు జనార్ధన్ రాజు, టిడిపి నాయకులు రవి యాదవ్ మురళీకృష్ణరాజు, సోమశేఖర్ యాదవ్, ధనంజయరాజు, చంద్రమోహన్, మోహన్ నాయుడు ఉన్నారు.

IN THE COURT OF THE CIVIL JUDGE (JUNIOR DIVISION) OF CHITTOOR
I.A.NO. 858 OF 2025
O.S.NO. OF 2025

Between:
The Villagers of Karakampalli, Thavanampalli Mandal Rep. by its Villagers G.Bhaskar Naidu & 9 others
...Petitioners/ Plaintiffs

And:
T.Yagamoorthy & 2 others
....Respondent/Defendant

NOTICE TO THE VILLAGERS OF KARAKAMPALLI,THAVANAMPALLI MANDAL, CHITTOOR DISTRICT-AP

Please take notice that the above petition filed by petitioner/ plaintiff under Order I Rule 8 and Sec. 151of CPC in the above unnumbered suit to file the plaint/suit under representative capacity of Karakampalli Village, Thavanampalli Mandal, Chittoor District with regard to the schedule property mentioned hereunder to safeguard the villagers property.

The above matter stands posted on **30-12-2025** for your appearance. If anyone have any objection appear on the above date at **10.30 a.m**. either in person or through an advocate, the matter will be decided exparte

SCHEDULE

Chittoor District- Chittoor Sub District- Chittoor Zilla Praja Parishad- Thavanampalli Mandal- Karakampalli Revenue village accounts- the vacant land in Sy.No.192 to an extent of Ac.266.66 sq. yards within the following boundaries:
East: Land of G.Suri and others,West; Panchayat office,North: Grama Kantam Land, South: N.Murali and others

Sd/- E.SUGUNASEKHAR REDDY
Advocate for the petitioners/Plaintiffs
Place :Chittoor, Date:23-12-2025